క్లుప్తంగా

స్త్రీ శక్తి పథకం ప్రారంభం



వేమూరు: స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. శుక్రవారం ఆయన వేమూరు బస్టాండ్ సెంటర్‌లో ఉచిత బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సూపర్ సిక్స్‌లో భాగం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం వేమూరు నుంచి వెల్లటూరు వరకు బస్సులో ప్రయాణం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్ పర్సన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి, మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకట సుబ్బయ్య, జొన్నలగడ్డ విజయబాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నీట మునిగిన పొలాల పరిశీలన



రేపల్లె: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మండలంలో నీట మునిగిన సాగు భూమిని మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి పంట పొలాలను పరిశీలించారు. వరదలకు కొన్ని రోజుల ముందు ఎరువులు వేసిన పొలాలలో అధిక నష్టం జరిగేందుకు అవకాశం ఉందన్నారు. మూడు నుంచి నాలుగు రోజులు మాత్రమే నీట మునిగిన పొలాలలో నష్టం తక్కువ ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారాలు

రేపల్లె: గత విద్యా సంవత్సరంలో మండలంలోని నల్లూరుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక హైస్కూల్లో శుక్రవారం నగదు ప్రోత్సాహక బహుమతులను శుక్రవారం అందజేశారు. దున్నా శాలిని, గొరిగిపూడి రోష్మాన్‌లకు ఒక్కొక్కరికి రూ.10,116లను సుఖవాసి చెంచయ్య మెమోరియల్ ట్రస్ట్ తరఫున సుఖవాసి బసవరామయ్య అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోరికపూడి నాంచారమ్మ, ఎస్‌ఎంసీ చైర్మన్ పులివర్తి జనార్ధనరావు, ప్రధానోపాధ్యాయులు వీవీ సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: మండల పరిధిలోని అద్దేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.

పూర్వ విద్యార్థుల సహకారం



చుండూరు(వేమూరు): చుండూరు మండలంలోని యడ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్రా శ్రీనివాసరరావు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన దాతలు, పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి రూ.1,27,120 అందజేశారన్నారు. పాఠశాలకు అందరూ సహకరిస్తే పాఠశాల అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ భయ్యా సతీష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో వరద తగ్గుముఖం



భట్టిప్రోలు: కృష్ణమ్మ శాంతించడంతో లంక గ్రామాల రైతులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రకాశం బ్యారేజీ నుంచి శుక్రవారం 3.12 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కేవలం లోతట్టు ప్రాంతాల్లోని పంటలు మాత్రమే వరద నీటిలో చిక్కుకున్నాయి. ఓలేరు పల్లెపాలెం, పెదలంక కాకులడొంక వద్ద వరద నీరు వెనుకకు మళ్లింది. పల్లెపాలెం వద్ద వరద నీరు తగ్గింది. ఓలేరు కోళ్లపాలెం, పెదపులివర్రు చప్టాలపై వరద నీరు తగ్గకపోవడంతో రాకపోకలు కొనసాగడంలేదు. ఆయా మార్గాల్లో తాత్కాలికంగా రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం కొంత వరద తగ్గినా లంక గ్రామాల వాసులు వెల్లటూరు చినరేవు హైలెవల్ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు.

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు

- అట్టహాసంగా స్వాతంత్య్ర దినోత్సవం
- జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రముఖులు
- ఆకట్టుకున్న విద్యార్థుల ర్యాలీలు, చిన్నారుల వేషధారణలు

బ్రిటీష్ వాళ్ల నుంచి విముక్తి పొందేందుకు.. దేశానికి స్వాతంత్య్రం సాధించేందుకు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా భారతీయులు పోరాడారని పలువురు వక్తలు పేర్కొన్నారు. తెల్లవారి తుపాకీ గుండ్లకు గుండెను అడ్డం పెట్టి వీరోచిత పోరాటాలు చేశారని తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనకు స్వాతంత్య్రం తెచ్చిపెట్టిందని అన్నారు. శుక్రవారం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా వాడవాడలా స్వాతంత్య్ర దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వేషధారణలు, విద్యార్థుల ర్యాలీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



రేపల్లెలో వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ

రేపల్లె: దేశ స్వాతంత్య్ర సమరంలో అసువులుభాసిన అమరులకు ప్రజలు రుణపడి ఉంటారని వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు అన్నారు. భారత 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం జెండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మేడికొండ అనిల్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కేవీ కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చదలవాడ శ్రీనివాసరావు, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చిత్రాల ఓబేదు, నాయకులు చిమట బాలాజీ, రాజపాల్, లియాకత్ బాషా, గోరిపత్తి గోపి, వసంతరావు, ఖాదర్, నాగిశెట్టి పవన్ ,చంద్రయ్య , ప్రదీప్ పాల్గొన్నారు. రేపల్లె పట్టణంలోని సబ్ కోర్టు హాలు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దివ్య సాయిశ్రావణి పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ కట్టు మంగ, రేపల్లె పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఆర్డీవో నేలపు రామలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ దివాకర్, పోలీసు సర్కిల్ కార్యాలయంలో సీఐ మల్లికార్జునరావు, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో ఎం.సుచిత్ర, టీడీపీ కార్యాలయంలో అనగాని శివప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పతాకానికి అభివాదం చేశారు.

భట్టిప్రోలు: మండలంలో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీడీవో ఎస్.వెంకట రమణ, ఎంఈవో నీలం దేవరాజు, వైఎస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, సూపరింటెండెంట్ సీహెచ్ జలజ, ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మేకా శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ ఎ.శాంతలక్ష్మి, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు. భట్టిప్రోలులో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దారా రవి కిరణ్మయ్, ఉప సర్పంచ్ బూర్లె రామ ప్రసాద్, పాలక వర్గ సభ్యులు, సచివాలయ, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు. పారిశుద్ధ్య మహిళా కార్మికులను సన్మానించి చీరలు బహూకరించారు.



చెరుకుపల్లి: త్రివర్ణ గౌను ధరించిన చిన్నారి

అమర్తలూరు(వేమూరు): మండల పరిషత్ కార్యాలయంలో ఉప ఎంపీపీ కూచిపూడి శ్రీనివాసరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో జొన్నలగడ్డ వినయ్‌బాబు, మండల విద్యా శాఖాధికారి కనపాల రమేష్, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

నగరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.నాంచారయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భార్గవ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐ శ్రీరామ్‌ప్రసాద్, సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రత్నకుమారి, ఎస్వీ ఆర్ ఎం కళాశాలలో ప్రిన్సిపాల్ అనగాని హరికృష్ణ, గ్రామ సచివాలయాల్లో గ్రామ సర్పంచ్‌లు, ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌ఎంసీ చైర్మన్‌లు జాతీయ జెండాలను ఎగురవేసి వందన సమర్పణ చేశారు.

అమర్తలూరు(వేమూరు): గోవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.మల్లికార్జునరావు, ఈ.విజయలక్ష్మి, కె.సుహాసిని, ఎస్.భాస్కరరావు పాల్గొన్నారు.

కుచ్చెళ్లపాడు(వేమూరు): మండలంలోని కుచ్చెళ్లపాడు గ్రామంలో స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మందా జనార్ధన్ పాల్గొని జెండా ఆవిష్కరించారు. యల్లమాటి దాసు, తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: మండలంలోని పిరాట్లంక పంచాయతీలో శుక్రవారం స్వాతంత్య్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ కమతం సాంబశివరావు జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో కమతం ఫౌండేషన్ ట్రస్ట్ కమతం విజయ కుమారి, సర్పంచి రమాదేవి, పంచాయతీ కార్యదర్శి చావలి సువర్ణబాబు, గ్రామ పెద్దలు వీరరాఘవయ్య, బ్రహ్మారావు, గంగాధర్, తోట నాగేశ్వరరావు, శివ సుబ్రహ్మణ్యం, వెంకయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయులు బొలిశెట్టి శ్రీనివాసరావు బహుమతులు అందచేశారు. అనంతరం చిన్నారులు జాతీయ జెండాలను చేతబూని పురవీధులలో తిరిగారు.



జాతీయ పతాకం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ

కర్లపాలెం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ యారం వనజ, ఎంపీడీవో శ్రీనివాసరావు, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ షాకీర్ పాషా జాతీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పందరబోయిన సుబ్బారావు, డెప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, వీఆర్వోలు, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం(కర్లపాలెం): పిట్టలవానిపాలెం మండలంలో స్వాతంత్య్ర వేడుకలను శుక్రవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ వెంకటేశ్వరరావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృపానందం, నాయకులు దొంతిరెడ్డి కోటిరెడ్డి, రెవెన్యూ, మండల పరిషత్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్స్, ఎంపీపీ, జెడ్పీటీసీ



భట్టిప్రోలు కార్యక్రమంలో సర్పంచ్ రవి కిరణ్మయ్, సచివాలయ, పారిశుద్ధ్య సిబ్బంది



కుచ్చెళ్లపాడు గ్రామంలో జెండా ఆవిష్కరణ



జెండా ఆవిష్కరణలో కమతం ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల

త్యాగాలకు ప్రతీక స్వాతంత్య్రం

బాపట్ల అర్బన్: త్యాగాలకు ప్రతీక స్వాతంత్య్రం అని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. జాతీయ జెండాను సుధీర్‌బాబు ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో పేదలకు స్వాతంత్య్ర ఫలాలు అందడం లేదని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఒక వర్గానికి చెందినవారికే అందడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మరుప్రోలు ఏడుకొండలరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, పిన్నిబోయిన ప్రసాద్, ఇనగలూరి మాల్యాద్రి, నర్రావుల వెంకట్రావు, గొర్రుముచ్చు వెంకటేశ్వర్లు, నక్కా వీరారెడ్డి, చెన్నకేశవులు, కటికల యోహోషువా, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు సుధీర్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి నారాయణరెడ్డి

విద్యార్థి దశ నుంచే పోటీతత్వం అలవర్చుకోవాలి

బాపట్ల టౌన్: విద్యార్థి దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఈటె బి.శరత్‌బోస్ తెలిపారు. పట్టణంలోని ఏకో హౌస్‌లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించి.. స్వాతంత్య్ర దినోత్సవం విశిష్టతపై వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు పంగులూరి హరిప్రసాద్, మాజీ సైనికుల రాష్ట్ర సంఘ అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కోలా పద్మజ, ప్రధాన కార్యదర్శి గురజాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల వేషధారణ



పలు వేషధారణలో లోటస్ పబ్లిక్ స్కూల్ చిన్నారులు



జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న ఏఎస్ఐ శ్రీనివాసరావు

చెరుకుపల్లి: దేశానికి స్వాతంత్య్రం మహనీయుల శ్రమకు ప్రతిఫలమని తహసీల్దార్ సీహెచ్ పద్మావతి అన్నారు. 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాల్లో నిర్వహించి మువ్వన్నెల జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలోని లోటస్ పబ్లిక్ స్కూల్ చిన్నారులు దేశ నాయకులు, త్రివిద దళాల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, ఎంపీడీవో సుభాని, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ పద్మావతి, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐ శ్రీనివాసరావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ రాజేంద్రం, పాఠశాలల్లో ఉపాధ్యాయులు, అన్ని సచివాలయాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యాలయాల్లో ఆయా పార్టీ నాయకులు జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటుకున్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి, కాటూరి కృష్ణయ్య, ఎంఈవోలు టి.నవీన్ కుమార్, పులి లాజర్ ఈవోపీఆర్డీ కేజీఏ శ్రీనివాసన్, లోటస్ పబ్లిక్ స్కూల్ డైరక్టర్ మరివాడ శివప్రసాద్, కొమ్మూరి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్య్రం

చెరుకుపల్లి: ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే దేశ స్వాతంత్య్రానికి కారణమని వైఎస్సార్ సీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. గుళ్లపల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. తొలుత మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. నేటి యువత దేశ నాయకులను స్మరించుకుంటూ దేశ భక్తిని చాటుకోవాలని గణేష్ అన్నారు. కార్యక్రమంలో చెరుకుపల్లి డాక్టర్ ఈవూరి కేశవతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుండి వెంకట రామిరెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయ ఆవరణలో వేడుకలు

స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబీకులకు సన్మానం

భట్టిప్రోలు: మండలంలో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్య్ర వేడుకల్లో భాగంగా స్వాతంత్య్ర సమరయోధుల కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో స్వాతంత్య్ర సమర యోధుడు మద్దుల వెంకట గిరిరావు మనుమడు గిరిధర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, ఎంపీడీవో ఎస్.వెంకట రమణ, వైఎస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్య శాస్త్రి, సూపరింటెండెంట్ సీహెచ్ జలజ, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



కుటుంబీకులను సన్మానిస్తున్న ఎంపీపీ లలిత కుమారి

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

నగరం: శ్రావణమాస శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలోని ముదిరాజ్‌వారిపాలెం శ్రీకొదండ రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రత కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

ప్రతిభావంతులకు ప్రోత్సకాలు

సూరేపల్లి(భట్టిప్రోలు): మండలంలోని సూరేపల్లి వీపీ అండ్ జీఎస్‌ఎం హైస్కూల్‌లో గత విద్యా సంవత్సరం పదో తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు శుక్రవారం వేమవరం గ్రామానికి చెందిన వీఎస్ఆర్ ట్రస్ట్ ఫౌండర్ జంగం చంద్రశేఖర్ నగదు బహుమతులు అందజేశారు. సంస్థ నుంచి విద్యార్థిని ఎస్.నవ్యకు రూ.10 వేలు.. పెనుమాల ఆదర్శ బాబుకు రూ.5 వేలు నగదును అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు ఐనంపూడి ఏసుదాసు, జక్కుల రవి ప్రసాద్, మేరుగ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు వేపూరి చలమయ్య, చింతల శ్యామ్ కుమారి పాల్గొన్నారు.

కర్లపాలెం: యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాలలో 2024–25లో మెరిట్ విద్యార్థులకు హెచ్‌ఎం సుగుణమణి అధ్యక్షతన ప్రోత్సాహక నగదు చెక్కులను అందజేశారు. ఫణికుమార్‌కు రూ.4వేలు.. జ్యోతికి రూ.3 వేలు.. మణికంఠరెడ్డికి రూ.2వేలు.. భానుతేజకు రూ.1,500లు.. ఇంటర్మీడియట్‌లో మెరిట్ మార్కులు సాధించిన ఎంపీసీలో ఐశ్వర్యకు రూ.3వేలు.. బైపీసీలో కె.మరియమ్మకు రూ.3వేలు చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బాబు పాలనలో మోసం గ్యారెంటీ



అమర్తలూరు(వేమూరు): కూటమి ప్రభుత్వంలో కౌలు రైతులు పూర్తిగా నష్టపోతున్నారని వైఎస్సార్‌సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన వెంకట రామకృష్ణ మూర్తి తెలిపారు. అమర్తలూరు మండలంలోని కోరుతాడిపర్రు గ్రామంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు రత్నబాబు, గోపి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు: శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. భట్టిప్రోలు, అద్దేపల్లి గ్రామ దేవతలు శ్రీదండిపార్వతి, శ్రీఅడెమ్మ తల్లి, భట్టిప్రోలు హిందూ శ్మశాన వాటికలో కొలువైన శ్రీ గుండి పార్వతికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పెదపులివర్రు గ్రామ దేవత శ్రీ గోగులమ్మ, శ్రీ భూ నీళ సమేత వరదరాజస్వామి దేవాలయంలో శ్రీ పేరిందేవి, శ్రీ రాజరాజ నరేంద్రస్వామి దేవాలయంలో శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. వెల్లటూరు గ్రామదేవత శ్రీ కట్లమ్మ తల్లి దేవాలయాల్లో అమ్మవార్లు ప్రత్యేక అలంకారాల్లో దర్శనమిచ్చారు.



ప్రత్యేక అలంకారంలో పెదపులివర్రు గ్రామదేవత

శ్రీ అంకమ్మ తల్లికి శ్రావణమాస సారె

కోనేటిపురం(భట్టిప్రోలు): మండలంలోని కోనేటిపురం పంచాయతీ పరిధి జంపనివారిపాలెం గ్రామ దేవత శ్రీఅంకమ్మ తల్లికి శుక్రవారం మహిళలు సారె సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమాలను కమిటీ నిర్వాహకులు పర్యవేక్షించారు.



సారె సమర్పిస్తున్న భక్తులు